# యు.జి.సి. సౌజన్యంతో జాతీయ సదస్సు

# సంస్కృతాంధ్ర సాహిత్యం - హాస్యం

**25,26 మార్చి 2022 (శుక్ర, శనివారములు)**








నిర్వహణ

## తెలుగు & ప్రాచ్య భాషా విభాగం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం**

నాగార్జున నగర్ - 522 510,

గుంటూరు, ఆంధ్రప్రదేశ్.




**ఆచార్య ఎస్.వి. కృష్ణారావు**
సదస్సు సంచాలకులు
తెలుగు & ప్రాచ్య భాషా విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్ - 522 510
ఫోన్ : 0863 - 2346500
0863 - 2346501



To Balaram Katchalla

+91 97052 50027

₹500

D. Kanaka Mahalakshmi,
Lecturer in Telugu

Completed • 21 March 2022 at 13:42

Axis Bank XXXX576115

UPI transaction ID
208062821865

To: BALARAM KATCHALLA
balaram.katchalla@oksbi

From: K M LAKSHMI DARAPUREDDY
(Axis Bank)
kanaka84maha-1@okaxis

Google Transaction ID
CICAgODNibSMRQ

POWERED BY UPI

G Pay

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం - తెలుగు & ప్రాచ్య భాషా విభాగం

యు.జి.సి. సౌజన్యంతో జాతీయ సదస్సు 25,26 మార్చి 2022

UGC

# సంస్కృతాంధ్ర సాహిత్యం - హాస్యం

## ప్రమాణ పత్రం

శ్రీ / శ్రీమతి / కుమారి / డా॥ / ఆచార్య ....దారపురెడ్డి కనకమహాలక్ష్మి....

కళాశాల / విశ్వవిద్యాలయం ....శ్రీ చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల....

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు & ప్రాచ్య భాషా విభాగం నిర్వహించిన జాతీయ సదస్సులో పాల్గొని "....మునిమాణిక్యం కథలు – హాస్య రసగుళికలు...." అనే అంశంపై పత్రసమర్పణ చేశారు.

తేది : 26 - 03-2022

నాగార్జున నగర్

ఆచార్య ఎన్.వి. కృష్ణారావు

సదస్సు సంచాలకులు

# హాస్య తరంగాలు

(ప్రత్యేక సంచిక)

## సంస్కృతాంధ్ర సాహిత్యం- హాస్యం

(యు. జి. సి. జాతీయ సదస్సు- ౨౫,౨౬ మార్చి -౨౦౨౨)



సదస్సు సంచాలకులు

ప్రొ. ఎన్. వి. కృష్ణారావు

సంపాదక మండలి

ఆచార్య పి. వరప్రసాద మూర్తి

ఆచార్య ఎన్. వి. కృష్ణారావు

డాక్టర్ ఫ. మాధవి

ప్రచురణ

తెలుగు & ప్రాచ్య భాషా విభాగం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

నాగార్జున నగర్ – 522510

గుంటూరు-ఆంధ్ర ప్రదేశ్

**హాస్య తరంగాలు**

(ప్రత్యేక సంచిక)

**సంస్కృతాంధ్ర సాహిత్యం- హాస్యం**

**(యూ. జి. సి. జాతీయ సదస్సు 25,26 మార్చి – 2022)**

**సంపాదకులు**

**ప్రొ. ఎన్. వి. కృష్ణారావు**

ప్రథమ ముద్రణ : మార్చి, 2023

ISBN: 978-93-5626-901-9

వెల : రూ 200/-

# హాస్య తరంగాలు

(ప్రత్యేక సంచిక)

## సంస్కృతాంధ్ర సాహిత్యం- హాస్యం

## (యూ. జి. సి. జాతీయ సదస్సు 25,26 మార్చి – 2022)

సంపాదకులు

ప్రొ. ఎన్. వి. కృష్ణారావు

ప్రథమ ముద్రణ : మార్చి, 2023

ISBN: 978-93-5626-901-9

వెల : రూ 200/-

టైపింగ్ & డిజైనింగ్ :

ఏంజల్స్ ప్రింటర్స్

ప్రత్తిపాడు, సెల్: 9951854571

ప్రతులకు :

ప్రొ. ఎన్. వి. కృష్ణారావు

ఆచార్యులు,

తెలుగు మరియు ప్రాచ్య భాష విభాగం,

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,

గుంటూరు.

ఫోన్: 9490218173

మెయిల్: vkraonarisetty@yahoo.com

**విషయ సూచిక**


| వ. సం | అంశం | పుట |
|---|---|---|
| I. | స్ఫూర్తిదాయకం | 1 |
| II. | హార్ధిక శుభాశంసనమ్ | 3 |
| III. | అభినందన | 4 |
| IV. | సంపాదకీయం | 6 |
| 1. | హాస్యం దివ్యౌషధం స్మృతమ్ – ఆచార్య పి. వరప్రసాద మూర్తి | 7 |
| 2. | హాస్య రస ప్రవాహాలు మన జానపద గేయాలు - డా. తరపట్ల సత్య నారాయణ | 10 |
| 3. | నండూరి వెంకట సుబ్బారావు గారి “హద్దులు – హద్దులు” హాస్యం - డి. సునీత | 15 |
| 4. | భానుమతి రామకృష్ణ గారి అత్తగారి కట్టుడు పళ్ళు – హాస్యం – జి. ఎం. మల్లేశ్వరి | 18 |
| 5. | సాక్షి వ్యాసాలలో హాస్యం - డా. వి. కె. టి. మహాలక్ష్మి | 21 |
| 6. | హాస్య ప్రసంగాలు - డా. సి. హెచ్. విజయ కుమార్ | 25 |
| 7. | గొల్లపూడి “బడ్జెట్ ప్రతిపాదన” హాస్య వ్యాసం - డా. ఎం. ఆర్. ఎల్. శంకరరావు | 29 |
| 8. | జొన్నవిత్తుల సినీ సాహిత్యం – హాస్యం - డా. ప్రసాదం శ్రీలక్ష్మీ | 34 |
| 9. | భానుమతి రామకృష్ణ కథలు – అత్త గారి హాస్యం - కోష్టు గోవిందరావు | 38 |
| 10. | కందుకూరి, చిలకమర్తి రచనలలో హాస్యం - తోట శ్రీనివాసరావు | 43 |
| 11. | తెలుగు హాస్య నవలల్లో అగ్రగణ్యం బారిష్టర్ పార్వతీశం - మామిడి మౌనిక | 47 |
| 12. | హాస్యం – జీవన రస నైవేద్యం – డా. పిల్లి వాసు, దాసరి విజయలక్ష్మి | 52 |
| 13. | ప్రహసనాలు – హాస్యం - డా. గూడూరి గ్లోరియ నెట్ | 59 |
| 14. | గురజాడ కన్యాశుల్కం - హాస్య రస చిత్రణ - పట్నాన ధర్మారావు | 64 |
| 15. | భాస మహాకవి రూపకేషు విదూషకస్య హాస్య పాత్ర పరిశీలనం - డా.పి.కోటిరత్నమ్ | 68 |
| 16. | కాదంబరి - హాస్యం - కె. పవన్ | 75 |
| 17. | జానపద సాహిత్యంలో పొడుపు గాథలు - హాస్యం - డా. ఎం. హరికృష్ణ | 80 |
| 18. | రామాయణంలో జానపద హాస్య గేయాలు - డా. డి. జ్యోతి | 85 |
| 19. | తెలుగు భాషలో జాతీయాలు – హాస్యం - డా. కె. బలరామ్ & ఎస్. వెంకటేష్ | 90 |

20.హాస్య పొడుపు గేయ గాథలు - కె. శ్రావణి 95

21.సిరిసిరి మువ్వ శతకం – హాస్యం - ఆర్. భట్టర్. ఉదయ్ కిరణ్ 97

22.ఆంధ్ర మహా భారతంలో ఉత్తర కుమారుడి పాత్ర - డా. ఐ. నాగార్జున 101

23.సంసార సాగరంలో కుటుంబ వ్యవస్థ - కె. ఏసురత్నం 106

24.స్వభాష వ్యాసంలో సభాధ్యక్షుని పరభాషా వ్యామోహమును జంఘాలశాస్త్రి అధిక్షేపించిన తీరులోని హాస్యం - దాసరి సుశీల్ ప్రత్యూష 111

25.మాధవి సనారా " హైకు దీవి" – హాస్యం - డా. పి. శ్రీనివాసరావు 114

26.మల్లవరపు జాన్ రచనలలో హాస్యోక్తి - కె. గిద్దమ్మ 121

27.సమ్మెట ఉమాదేవి గారి "మనసు నిండింది" కథ హాస్యం - కె. పుణ్యవతి 125

28.హాస్యము – పరిణామం - జి. అశోక్ రాజు 128

29."చాదస్తపు బ్రాహ్మణుడు" జానపద కథ - డా. పి. రాజశేఖర్ 134

30.జానపద ప్రాణి పాటలు - డా. డి. రమేష్ 138

31.తెలివిని ఎత్తుకెళ్లిన గాలి దెయ్యాలు - ఎస్. శివయ్య నాయక్ 142

32.కథా సాహిత్యంలో హాస్య రస పోషణ - వై. బుజ్జి 145

33.జానపద సాహిత్యం హాస్య రస పోషణ - వి. లక్ష్మీ కుమారి 150

34.బాణబట్ట కాదంబర్యామ్ హాస్య రసః - బి. సుకన్య 155

35.కూనలమ్మ పదాలు – ఆరుద్ర సరదాలు - డా. అందుగులపాటి శ్రీనివాసరావు 160

36.మునిమాణిక్యం కథలు -హాస్య రస గుళికలు - డి . కనకమహాలక్ష్మి 163

37.పొత్తూరి విజయలక్ష్మి రచనలు – హాస్య పరిమళం - దిట్టకవి తిరుమల శ్రీనివాస్ 166

38.భమిడిపాటి సోమయాజి కథలు – హాస్య రస పోషణ - మొండి స్వామి 170

39.తెలుగు సాహిత్యంలో హాస్య పరిణామ వికాసం - పంపోతు. నాగేశ్వరరావు 174

40.కన్యాశుల్కం నాటకంలో గిరీశం -హాస్యం - కె. శ్రీనివాస్ 178

41.యిక్కుర్తి నరసింహారావు గారి సుఖీభవ నాటిక – హాస్య చతురత - డా. జి. శ్రీనివాస్ 184

42.వారణాసి నాగలక్ష్మి కథలు – హాస్యం - గుదె. శివశంకర్ 188

43.నండూరి వారి హద్దులు – హద్దులు కథ హాస్యం - నెమ్మలూరి భవాని 192

44.పేరడీ - ఎన్. హెచ్. పి. కిరణ్ కుమార్ 196

45.నాగానంద నాటకే తృతీయాంకే సముపవర్ణితః హాస్య రసః - ఏకం అధ్యయనం – డా . సి. హెచ్. పవన్ కుమార్ 200

46.చారిత్రక గేయాలలో హాస్యం – డా. పెరుగుపల్లి బలరామ్ 207

47.సరదా హాస్య కథలు - భాస్కర రావు 211

48.తెలుగు జానపదుల సాహిత్యంలో హాస్య ఘట్టాలు – ఆలా. వేళంగిణి రాజు 214

49.స్వప్న వాసవదత్త నాటకే – హాస్య చతురత – డా. కె. యస్వంత్ కుమార్ రెడ్డి 218

50.సాహిత్యంలో హాస్యం – ఎ. వెంకటేశ్వర్లు 223

51.జానపదుల పెళ్లి వేడుకలు – హాస్యం -సి. హెచ్. ఉమారాణి 227

52.వైవిధ్యభరితం హాస్యం! – డా. కొలిపాక అరుణ 234

53.శ్రీ శ్రీ కవిత్వంలో హాస్యం – డా. పత్తూరి శ్రీనివాసులు 238

# ముని మాణిక్యం కథలు - హాస్య రసగుళికలు

దారపురెడ్డి కనకమహాలక్ష్మి
తెలుగు అధ్యాపకురాలు
ఎస్.సి.ఐ.ఎమ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల
తణుకు
చరవాణి : 9959327185
email: kanaka84maha@gmail.com

నవరసాలలోనూ హాస్యానిది ఒక ప్రత్యేక స్థానం. హాస్యం లేనట్లయితే మన జీవితం విషాదంతో ఉంటుందని చెప్పను గానీ, సంతోషం ఉండదని మాత్రం చెప్పగలను. మన నిత్య జీవితంలో అకస్మాత్తుగా జరిగే సంఘటనల నుండి కానీ, వేరొకరి పొరపాటు లేదా అజ్ఞానం లేదా దుస్థితి పట్ల మరొకరు నవ్వి, వినోదం పొందడం ద్వారా కానీ హాస్యం జనించవచ్చు. అటువంటి హాస్య రచనలు రాసిన వారిలో మునిమాణిక్యం నరసింహారావు గారు ఒకరు.

మునిమాణిక్యం నరసింహారావుగారు బహుముఖ ప్రజ్ఞలు, మితభాషి, అయినా మాటకలిస్తే అమితంగా మాట్లాడే సంభాషణా చతురులు. ఆయన నవలలు, కథలు, పద్యాలు, నాటకాలు వ్రాసారు. ఈ రోజుకూ మనకు హాస్య రచన అనగానే మొదట గుర్తుకు వచ్చేది ఆయన కథలే. ఈ కథల ద్వారా ఆయన వ్రాసినవి రాశిలో గాని, వాసిలోగాని తక్కువేమి కాదు. ఆయనను తెలుగు పాఠకులు, విమర్శకులు హాస్య రచయితగానే పరిగణించారు. హాస్యము రాయటం ఎంతకష్టమో, రాసి మెప్పించటము మరీ కష్టం.

నిండైన గృహస్థ జీవితాన్ని అనుభవించేటందుకు, జీవితము పట్ల సమరస భావాన్ని పెంచుకునేందుకు అవసరమైన మనోధైర్యాన్ని పాఠకులలో పెంచేందుకు తన రచనల ద్వారా కృషిచేసిన వ్యక్తని ప్రముఖులచేత ప్రశంసలు పొందిన వ్యక్తి మునిమాణిక్యం నరసింహారావుగారు. ఈయన తన కథలలో తన వృత్తిని, ప్రవృత్తిని జోడించి రంగరించి, తన జీవితాన్ని, ఉపాధ్యాయవృత్తిని, మధ్యతరగతి కుటుంబాల పరిస్థితిని, కథా వస్తువుగా తీసుకుని అతి సున్నితమైన చిన్న విషయాలను కూడా ఎంతో ఉదాత్తముగా మనకు కానుకలుగా అందించారు.

తోటి మనుషులతో మాట్లాడే తీరికే లేని నేటి ఆధునిక హడావిడి సమాజానికి మునిమాణిక్యం నరసింహారావు కథలు తేనెపట్టులాంటివి. హాస్య రసమాధుర్యాన్ని పంచే రసగుళికల్లాంటివి. అందుకే వయోభేదం లేకుండా, ప్రతి ఒక్కరూ ఆయన రచనలు చదవాలి, చదివించాలి. మునిమాణిక్యం రచనలలో అధిక భాగము ప్రధానముగా ఆత్మ కథా సదృశ్యమైనవి. అంటే తన వాస్తవానుభవాలను, మానసిక అనుభూతులను కథలుగా, నాటికలుగా, నవలలుగా మలిచారు.

“దారి పొడగునా గుండె నెత్తురులు తర్పణ చేస్తూ పదండి ముందుకు” అంటాడు శ్రీశ్రీ. ఆ విషయమై మునిమాణిక్యం గారిని ఒకరు ప్రశ్నిస్తే దానికి ఆయన సమాధానం చూడండి. “నేను ఎక్కడికీ పొమ్మనను. ఇంట్లోనే ఉండమంటాను. ఒకవేళ ఏదైనా పనిమీద బయటకు వెళ్లినా, సాయంత్రానికి ఇంటికి వచ్చి, ఆవిడ ఇచ్చిన కాఫీ పుచ్చుకుని, పిల్లలతో హాయిగా ఆడుకుంటూ కాలం గడపమంటాను.”

“ప్రొద్దస్తమానం చేలల్లో పనిచేసి, సాయంత్రానికి ఇళ్లకు వస్తారు వనితలు. వాళ్లు రంగు రంగుల చీరలు కట్టుకుని నవ్వుతూ, పేలుతూ, ఒకరిపై ఒకరు పడుతూ నడుస్తున్నారు. వదినా మరదళ్ళ మధ్య, అత్తా కోడళ్ళ మధ్య జరిగే సరసాభిరామమైన హాస్యాలు, పలుకులు వినాలి. ఇటువంటివి చూచి, బ్రతకడానికి కావలసిన ధైర్యాన్ని సంపాదించుకోవాలి. మిగతాదంతా ఏడ్పేగా” అంటారు మునిమాణిక్యం గారు. జీవితానికి తృప్తి, ఆనందము దేనివలన వస్తాయో దానినే

కథా వస్తువులుగా తీసుకోవాలి అంటారాయన. ఆ వరసలో హాస్య ప్రధానంగా వచ్చిన కథలలో "అల్లుళ్ళు" కూడా ఒకటి. దీనిలో దొంగ పెద్దమనిషి, సుందరమ్మ అల్లుడు అనే కథలను గురించి తెలుసుకుందాం. "దొంగ పెద్దమనిషి" అనే కథలో ఆ వూరిలో దొంగల హడావుడి ఎక్కువగా ఉండడంతో మాస్టారు గారు, అతని భార్యాపిల్లలూ, ఇంకా వారి ఇంట్లో అద్దెకు వుండే రామకృష్ణయ్య గారూ ఈ దొంగల బారి నుండి ఎలా తప్పించుకోవాలా అని ఆలోచిస్తుంటారు. అందరూ మేలుకుని కూర్చుందాం అనుకుంటారు కానీ అది సాధ్యమయ్యే పనికాదు కదా! పైగా దొంగలు మనింటికి వస్తారో రారో కూడా తెలియకుండా మేలుకొని వుంటే శ్రమ అంతా వృధా అవుతుంది అనుకుంటారు. మళ్ళీ "ఈ ఇంట్లోకి రాత్రిళ్ళు అనుజ్ఞ లేకుండా వచ్చినవాళ్లు శిక్షించబడుదురు "అని రాసి బోర్డు పెడదామనుకుంటారు. మళ్ళీ దొంగలెవరైనా అనుమతి తీసుకుని వస్తారా? అని అనుకుంటారు.

ఈ విధంగా వారి ఆలోచనలు అన్నీ మనకు నవ్వు తెప్పిస్తాయి. చివరికి "ఈ ఇంట్లో భయంకరమైన కుక్కలున్నవి. కొత్త మనుష్యులను పీకి చంపును" అని బోర్డు రాసి పెడతారు. అయితే అక్కడ కూడా వీరికి మరో సమస్య ఎదురవుతుంది. ఏమిటంటే ఆ దొంగ ఈ బోర్డు చూడకుండా లోపలికి వచ్చేస్తే ఎలా అని, దానికి వారు ఒక కోడిగుడ్డు లాంపు వెలిగించి, గేటు దగ్గర వేలాడదీయడం అనేది వారి అతి జాగ్రత్తగా కనిపిస్తుంది. మళ్ళీ అసలు ఆ కాగితం దొంగలు చదివినా, కుక్కలున్నాయని నమ్మాలి కదా అనిచెప్పి, అందరూ కుక్కల్లాగా వివిధ రకాల అరుపులు అరుస్తారు. తర్వాత ఇక భయమేమీలేదనుకుని నిద్రకు ఉపక్రమిస్తారు.

రాత్రి 2 గంటల సమయంలో గదిలోకి దొంగ రాగానే ఎందుకు వచ్చావు అని అడుగుతాడు మాష్టారు. ఆ దొంగ ఇతని అమాయకత్వానికి నవ్వుకుని, "నిన్ను చూసి, అంతా కులాసాగా వున్నారా" అని అడగడానికి అనగానే మాష్టారు రామకృష్ణ గారిని కూడా లేపి, ఇతను చాలా మంచి దొంగ అని పరిచయం చేస్తాడు. సరేమరి మేము కుక్కలున్నాయని బోర్డు రాసిపెట్టాం చూడలేదా? అంటే ఆ దొంగ అప్పుడు చూడడమే కాదు, వాటి అరుపులు కూడా విన్నాను. అరిచే కుక్క కరవదు అని తెలుసు. పైగా ఆ కుక్కలు మాట్లాడుకోవడం కూడా విన్నాను అనడం మనకు నవ్వు తెప్పిస్తుంది. చివరికి ఆ దొంగ ఇంట్లో ఏమీ విలువైనవి అంటే డబ్బు, బంగారం లేవని తెలుసుకుని వెళ్ళిపోతాడు కానీ, మన మాస్టారు కుటుంబం మాత్రం విలువైన బంగారం లాంటివి మాత్రమే దొంగతనం చేసే ఆ దొంగ మనింటికి వచ్చాడంటే, ఖచ్చితంగా మన ఇంట్లో మనకు తెలియకుండా ఎక్కడో ఒకచోట విలువైన వస్తువో, బంగారమో వుండే ఉంటుంది అని వారందరూ వెదకడం వారి అమాయకత్వాన్ని తెలియజేస్తుంది. వారి ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోయినా, ఒకవేళ దొంగలు వస్తే ఏం చేయాలి, దొంగలు పడకుండా ఇంటిని ఏ విధంగా కాపాడుకోవాలి అనే తపన, ఆత్రం మనకు ఈకథలో కనిపిస్తాయి. అలాగే సునిశితమైన హాస్యం మనకు ఈ కథలో కనిపిస్తుంది.

" సుందరమ్మ అల్లుడు" అనే కథలో 20 సంవత్సరాల వయసున్న శర్మ అనే కుర్రవాడికి వివాహమవుతుంది ఆ అబ్బాయికి అసలే సిగ్గెక్కువ. శర్మ తన భార్య పుట్టింటికి వెళ్తుంటే ఆమెను రైలెక్కించడానికి వెళ్లగా, అతని భార్య మీరు శనివారం రండి, నేను వచ్చేస్తాను, అక్కడ అన్నప్రాసన అయిన తర్వాత పెద్దగా పనేమీ ఉండదు అనగా శర్మ కుదరదు, నాకు పరీక్షలు దగ్గరకు వచ్చినవి అంటాడు. ఎందుకంటే ఆ అమ్మాయి కొత్తగా కాపురానికి వచ్చినప్పటికీ భర్త దగ్గర సిగ్గుతో కానీ, భయ భక్తులతో కానీ ఉండకపోవడం, అతను రాత్రుళ్ళు పొద్దెక్కినా ఇంకా చదువుతూవుంటే ఇక చాలు పడుకోండని దీపం ఆర్పేయడం చేస్తుంది. కాబట్టి ఆమె ఇప్పుడు పుట్టింటికి వెళ్తుంది కదా, బాగా చదువుకుందాం అనుకున్నాడన్నమాట. కానీ ఆ రోజు రాత్రి అతనికి సరిగా నిద్ర పట్టలేదు. తనను అన్నం తినడానికి ఎవరూ పిలవలేదు, తానే వెళ్లి తల్లిని అడిగి పెట్టించుకుని తిన్నాడు. కాలేజీకి వెళ్ళాడు కానీ, రోజులా కాకుండా ఈ రోజు శర్మ చాలా చిరాకుగా వున్నాడు. సాయంత్రం గజిబిజిగా పడివున్న పుస్తకాలు చూసి, కొద్దిగా సర్దు, నా కలం

ఎక్కడుంది అని తల్లినడిగితే నాకేం తెలుసు? అన్నీ కోడలే చూస్తుండేది అనడంతో ఆమె లేని లోటు అతనికి తెలిసివస్తుంది. కానీ తనంతట తాను అత్తగారింటికి వెళ్లి, భార్యను పంపించమంటే అందరూ లోకువగా చూస్తారని అనుకుంటాడు. కానీ, అతని చదువు సరిగా సాగడంలేదు. అన్ని అవసరాలూ భార్య వున్నపుడు చక్కగా తీర్చేది. కానీ ఇపుడు అతనికి చాలా చిరాకుగా వుంది. అద్దం, దువ్వెనకు కూడా నేను లోకువైపోయాను, తనున్నపుడు ఎక్కడ పెడితే అక్కడ ఉండేవి అనుకోవడం అతని పసితనపు ఛాయలు ఇంకా పోలేదనిపిస్తుంది. ఇలా ఉండగా అతని తల్లి "కోడలు అక్కడుంటే ఇక్కడ ఎట్లా జరుగుతుందిరా?" అనే మాట అనడంతో అతనికి తనంతట తాను కాకుండా, తన తల్లి చెప్పింది కాబట్టి వచ్చానని చెప్పుకోవచ్చు అనుకుని అత్తగారింటికి బయలుదేరి వెళతాడు.

అక్కడ మామగారు ఉదయమే 10 గంటలకల్లా భోజనం చేసి బయటకు వెళ్లే అలవాటు, కానీ ఇతనికి ఉదయాన్నే ఫలహారంగా ఇడ్లీలు తినకపోతే ఏదో వెలితిగా ఉంటుంది. ఇది తెలియని అత్తగారు అతను అక్కడకు వెళ్ళేటప్పటికే 9.30 ని. అవడంతో మరో అరగంటలో భోజనం చేస్తారు కదా అని కాఫీ మాత్రమే ఇస్తుంది. ఇతను బయట ఎవరినో కలవాలి అనే సాకుతో హోటల్‌కి వెళ్లి ఇడ్లీలు తినేసి వస్తాడు. వచ్చిన వెంకటనే అత్తగారు భోజనం వడ్డించడంతో తినలేక అవస్థపడుతుండటం చూసి ఏమైంది నాయనా అని అడిగితే, ప్రయాణం చేసి వచ్చానుకదండీ, అందుకే ఆరోగ్యం సరిగా లేదని తప్పించుకుంటాడు. కొద్దిగా పెరుగుతో అయినా తినమనేసరికి, ఒక ముద్ద నోట్లో పెట్టుకునేసరికి అతనికి ఆకలి అనిపిస్తుంది. కానీ మళ్ళీ అన్నం వేయించుకోవడానికి మొహమాటపడతాడు.

మొత్తానికి శర్మ తెలివితక్కువవాడు. ఎదుటివారు తన గురించి ఏమనుకుంటారోనని తన ఆకలిని దాచుకుంటాడు. కానీ ఆకలికి ఆగలేని ప్రాణం. ప్రయాణ బడలికతో ముసుగుతన్ని పడుకుంటాడు. దానితో అతను బాగా నిద్రలో ఉండగా మరదలి పిల్ల వచ్చి, అతనిని లేపుదామని చెయ్యి పట్టుకునేసరికి ఒళ్ళు వెచ్చగా ఉండడంతో బావగారికి జ్వరం వచ్చిందని తల్లితో చెబుతుంది. దాంతో ఆవిడ అతని పరిస్థితి గురించి చుట్టుపక్కల వారికి చెప్పగా, దీనికి పథ్యం ఒకటే మార్గమని చెప్పడంతో సాయంత్రం కూడా అతనికి కేవలం కాఫీ మాత్రమే ఇస్తారు.

శర్మ భార్య కనుక ఒకసారి అతని దగ్గరకు వస్తే అసలు విషయం చెప్పేవాడే, కానీ ఆ పిల్లను ఇతనికి ఆరోగ్యం బాలేదని అతని దగ్గరకు వెళ్లొద్దని ఆమె తల్లి చెప్పింది. రాత్రికి కూడా అతనికి భోజనం పెట్టకుండా పాలు మాత్రమే ఇచ్చేసరికి, ఉదయం నుండి ఆకలితో వున్న శర్మకు నిద్రపట్టలేదు. కొంచెంసేపటికి భార్య ఇతనిని చూద్దామని ఎవరూ చూడకుండా వస్తుంది. భార్య రాగానే నవ్వుతూ పలకరిస్తే, తనకేమీ జబ్బు చేయలేదని అనుకునేది. కానీ భార్య రావడం గమనించి, మళ్ళీ తెలివితక్కువ తనంతో ముసుగుతన్ని అటువైపుకి తిరిగి పడుకుంటాడు. చివరికి జరిగిన విషయం చెబుదామన్నా సిగ్గుతో చెప్పలేక, తనకు ఆకలిగా వుంది అని మాత్రం నెమ్మదిగా చెబుతాడు. అలా నెమ్మదిగా చెప్తే ఆపిల్ల అసలు నమ్మదు. కాబట్టి అతను గట్టిగా మళ్ళీ నాకు ఆకలిగా వుంది అంటాడు. కానీ ఆ అమ్మాయి మరో విధంగా అర్థం చేసుకుని అక్కడినుండి వెళ్ళిపోతుంది. తర్వాతి రోజయినా అతనికి అన్నం పెట్టారా, లేదా అనేది మాత్రం కథకుడు చెప్పలేదు. కానీ శర్మ వంటి తెలివితక్కువ వాళ్ళు ఈ ప్రపంచంలో ఎలా బ్రతుకుతారా అనేదే ప్రశ్న. ఈ కథలో మనకు శర్మ అత్తగారింటి దగ్గర మొహమాటం, తెలివితక్కువ తనం తోనూ పడేపాట్లు పాఠకులకు వినోదంతో పాటు, మనకు అతనిపై జాలిని కూడా కలిగిస్తాయి. ఏం చేస్తే ఎవరేమనుకుంటారో అనే బిడియం, లేనిపోని డాంభికం మనకు నవ్వు తెప్పిస్తాయి.

ఈ విధంగా మునిమాణిక్యంగారి కథలలో పాత్రలన్నీ పాఠకులకు హాస్యాన్ని అందించి, ఆనంద పరవశులను చేస్తాయి. మనసుకు ఆహ్లాదాన్నందిస్తాయి. ఆయన కథలు చదువుతున్నంత సేపూ మన పెదవులపై చిరు మందహాసం నాట్యం చేస్తున్నదన్న మాట.

ఆధార గ్రంథం: అల్లుళ్ళు –ముని మాణిక్యం నరసింహారావు